గుమ్మడిదల : కొత్తపల్లిలో కారుగుర్తుకు ఓటేయ్యాలని కోరుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

నల్లవల్లిలో రోడ్‌షోలో ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గూడెంమహిపాల్‌రెడ్డి

ఊరూరా గులాబీ జాతర

- గ్రామాల్లో రోడ్ షో, ఇంటింటి ప్రచారం
- అన్ని కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు
- సంక్షేమ సర్కారును ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

గుమ్మడిదల, నవంబర్ 17 : సీఎం కేసీఆర్ సర్కారుకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పటాన్‌చెరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి, నాగిరెడ్డిగూడెం, రాంరెడ్డిబావి, వీరారెడ్డిపల్లి, మొల్లగూడ, కానుకుంట, మంభాపూర్, అనంతారం గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. దీనికి ముందు బొంతపల్లి వీరన్నగూడెంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. బొంతపల్లి బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీల నుంచి ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాల ప్రజలు బోనాలు, డప్పు చప్పులతో స్వాగతం పలికారు. కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి గజమాలతో ఆయనను సన్మానించారు. మంభాపూర్ గ్రామంలో అలీఅబ్బాస్ దర్గా వద్ద మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నాగిరెడ్డిగూడెంలో సర్పంచ్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు గజమాలతో సన్మానించారు. కానుకుంట, రాంరెడ్డిబావి, వీరారెడ్డిపల్లి, మొల్లగూడ, అనంతారం గ్రామాల్లో గులాబీశ్రేణులతో రోడ్‌షో కొనసాగింది. ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో, తాను ప్రకటించిన నవ రత్నాల మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. నమ్మకానికి ప్రతీక బీఆర్ఎస్, నయవంచనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్దిప్రవీణావిజయ భాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, వైస్ఎంపీపీ మంజుల వెంకటేశ్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకటేశంగౌడ్, ప్రకాశ్, శివకుమార్, సర్పంచులు ఆంజనేయులు, శంకర్, హన్మంత్‌రెడ్డి, వాసవి దామోదర్‌రెడ్డి, రేణుకాస్వామి, దీపానరేందర్‌రెడ్డి, కంజర్ల శ్రీనివాస్, రాజశేఖర్, ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, మురళీ, పొన్నబోయిన మమతావేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాజీపల్లి గ్రామానికి అంబులెన్స్ అందజేత

జిన్నారం, నవంబర్ 17 : ఖాజీపల్లి గ్రామానికి ఎస్ఎంఎస్ లైఫ్ సైన్సెస్ పరిశ్రమ శుక్రవారం అంబులెన్స్‌ను అందజేసింది. అంబులెన్స్ వాహనానికి సంబంధించిన పత్రాలను పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చిట్ల సత్యనారాయణకు పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ అంకారావు అందజేశారు. అత్యవసర సమయంలో గ్రామస్తులకు అంబులెన్స్ చాలా ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామానికి అంబులెన్స్ అందజేసిన పరిశ్రమ యాజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మంచిని మర్చిపోతే కష్టాలే

కల్హేర్ నవంబర్ 17: బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన 9ఏండ్లండ్లో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆదరించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని ఖానాపూర్ కే, ఖానాపూర్ తండా, జమ్లాతండా, తుకారాం తండా, అలీఖాన్‌పల్లి, రాపర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టగా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ కృషి చేస్తారన్నారు. రాష్ట్రంలో సంపదను పెంచి ప్రజలకు పంచిపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నంబర్ 1గా నిలుపుతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న ఆరు గ్యారంటీలను నమ్మితే నష్టమే జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని, ప్రజలకు మంచి చేస్తున్న మహానాయకుడిని మర్చిపోతే కష్టాలను కొని తెచ్చిపెట్టుకున్నట్టేనన్నారు. అవినీతి అక్రమాలకు తావులేకుండా, పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్, పార్టీ అధ్యక్షుడు రాంసింగ్, జడ్పీటీసీ నర్సింహారెడ్డితో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధే మంత్రంగా ప్రచారం

పటాన్‌చెరు మండలంలో పలు గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ కార్పొరేటర్ మెట్టుకుమార్ నే తృత్వంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మసీదుల వద్ద ఓట్లు అభ్యర్థించారు. పట్టణంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగరి అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గూడె మహిపాల్‌రెడ్డి తనయుడు గూడెం విక్రమ్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి బొల్లారం మున్సిపాలిటీలోని ఐడిఏ బస్తీ, వైఎస్సార్ కాలనీలకు చెందిన 200మంది మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

- పటాన్‌చెరు బృందం, నవంబర్ 17

పటాన్‌చెరు : చిట్కుల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రామచంద్రాపురం : ఆర్సీపురం కానుకుంటలో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

అమీన్‌పూర్ : ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ బిజిలి రాజు

అమీన్‌పూర్ : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



బొల్లారం : వెంకట్‌రెడ్డినగర్‌లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి



రామచంద్రాపురం : భారతీనగర్ ఎల్ఐజీలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం : బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

జిన్నారం : పెద్దమ్మగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బొల్లారం : ఎమ్మెల్యే తనయుడు గూడెం విక్రంరెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన స్థానికులు